తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఆగస్టు 24, 2025 | సంపుటి-1 సంచిక-255 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

# చెత్త శుద్ధిపై దృష్టి సారించాలి



- డంప్ యార్డ్ ఆధునీకణకు హెచ్ఎండీఏ నిధులు
- హెచ్ఎండీఏ కమిషనర్ సహకారంతో 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2

సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి డంప్ యార్డ్ సమస్య పై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో జగ్గారెడ్డి సమీక్ష సమావేశంలో చర్చించారు.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)



## ఏడుపాయల..
# చైర్మన్ పదవికి గ్రహణం వీడేనా?

**రెండుసార్లు నోటిఫికేషన్ వేసినా దరఖాస్తులు నిల్**

- నామినేటెడ్ పదవులకు స్థానిక ఎన్నికల గండం
- పాపన్నపేటలో కొనసాగుతున్న చర్చ
- ఏడుపాయల చైర్మన్ అభ్యర్థిపై వీడని సందిగ్ధం
- ఎదురుచూపుల్లో ఆశావహులు

3

తెలంగాణలోనే ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల దేవస్థానంకు గ్రహణం వీడడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళకు దగ్గర పడుతున్నా నామినేటెడ్ పోస్టుల విషయంలో ఇంకా స్పష్టత రావడం లేదు. ముఖ్యంగా ఏడుపాయల చైర్మన్ పదవి ఊరిస్తూ ఆశావహుల్లో నిరాశను కలిగిస్తోంది. చైర్మన్ పదవి భర్తీ కోసం రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఎవరు కూడా దరఖాస్తు చేసుకోక పోవడంతో అయోమయానికి గురవుతున్నారు. సాదారణంగా స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించిన వ్యక్తికే ఏడుపాయల చైర్మన్ నియామకం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎవరికి అవకాశం కల్పిస్తారోనని సందిగ్ధం నెలకొంది. త్వరలోనే చైర్మన్ పదవిని భర్తీ చేస్తారని ఆశించినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించడంతో ఎన్నికల తర్వాతనే చైర్మన్ పదవికి మోక్షం లభించనుందని భావిస్తున్నారు.

## ఆస్తి సంబంధిత నేరాలు గ్యాంగ్ కేసులుగా గుర్తింపు

- గ్యాంగ్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించండి
- సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

6





## శనేశ్వర కల్యాణోత్సవం

- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ
- కేతకీ ఆలయం సప్తపురి శనీఘాట్‌లకు పోటెత్తిన భక్తులు

6

## వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- 202425 సీజన్ ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీలు త్వరగా పూర్తిచేయాలి
- అదనపు కలెక్టర్ మాధురి

6

## డంపింగ్ యార్డ్ ప్రశ్నార్థకమేనా!

- 202 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష
- ఎండను, వానను లెక్క చేయని గ్రామస్తులు
- ఎత్తి వేసే వరకు ఉద్యమం ఆగదు : నల్లవల్లి గ్రామస్తులు

4



# చెత్త శుద్ధిపై దృష్టి సారించాలి

- డంప్ యార్డ్ ఆధునీకణకు హెచ్ఎండీఏ నిధులు
- హెచ్ఎండీఏ కమిషనర్ సహకారంతో 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి డంప్ యార్డ్ సమస్య పై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో జగ్గారెడ్డి సమీక్ష సమావేశంలో చర్చించారు. చెత్త ను సెగ్రిగెట్ చేయడానికి ఉన్న టెక్నాలజీ, డీపీఆర్ సిద్దంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెత్త ను శుద్ధి చేయటానికి హెవీ మిషనరీ అవసరం పడుతుందని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. డంప్ యార్డ్ లో ఎప్పటికప్పుడు చెత్తను శుద్ధి చేసే అత్యాధునిక టెక్నాలజీ వినియోగించాలని, అందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న, ఇతర మున్సిపాలిటీల్లో అమలవుతున్న పద్దతులను అధ్యయనం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ సహకారంతో డంప్ యార్డ్ ను ఆధునీకరించేందుకు 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు జగ్గా రెడ్డి తెలియజేసారు. డంప్ యార్డ్ నిర్వహణ, చెత్తను శుద్దికరించడానికి అవసరమైన నిధు లను తెచ్చేందుకు తాను కృషి చేస్తానని, అం దుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులను జగ్గారెడ్డి కోరారు. సంగారెడ్డి దంపు యార్డు ఆధునికరణపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ తో జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సమీక్షలో రూ 18 కోట్ల హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి తెలియజేసారు.

# సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరని లోటు

- సిపిఐ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ. రెహమాన్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 23 (సిరి న్యూస్) :** సిపిఐ సంగారెడ్డి జిల్లా కేంద్రం మార్క్స నగర్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ.రెహమాన్ మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల మహిళల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, అంతేకాకుండా రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం, నైతిక విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. మన దేశంలో ధనిక పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు, జైళ్లు, నిర్బంధాలు ఇబ్బందులు ఎదుర్కొని ధైర్యంగా పోరాడిన దీరుడు సురవరం సుధాకర్ రెడ్డి, తన ఆశయమైన మార్క్సిజం లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజలు పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ అలీ, అనురాధ, శోభగౌడ్, రజియా, భాగ్య, యాదమా, మల్లమా, నిర్మలా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస ఆఖరి రోజు ముఖ్యఅతిథిగా శ్యామ్ రావు



**జహీరాబాద్ ఆగష్టు 23 (సిరి న్యూస్) :** శ్రావణ మాస ఆఖరి రోజు అమావాస్య ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు రావడం జరిగినది. జహీరాబాద్ రామ్ నగర్ హనుమాన్ మందిరంలో మరియు మాణిక్ ప్రభు వీధి హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా, పారాయణలు, భజనలు, కీర్తనలు, లింగాష్టకం సనాతన ధర్మంలో ఉన్నటువంటి అందరికీ అవసరమైనటువంటి కథలు, హారతి కార్యక్రమాలు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినారు. అందరూ చాలా ఉత్సా హంతో మందిరం నిండా కూర్చుని పారాయ ణం చేసి ప్రసాద వితరణ చేసి వెళ్లినారని పిల్లలు, పెద్దలు కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారని తెలియజేశరు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

- 12వ వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ నాని



**ఆందోల్ ఆగస్టు 23 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 12వ వార్డులో మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు నాని ఇంటింటికి తిరిగి మొక్కలు గులాబీ, ఉసిరి, మామిడి, దానిమ్మ, వంటి పుల పండ్ల మొక్కలు పంపిణీ చేశాడు. వార్డులో డెంగ్యూ ,మలేరియా ,టైఫాయిడ్ ,వంటి విష జ్వరాలు సోకకుండా డ్రై డే ద్వారా ప్రజలకు నిలువ ఉన్న మురికి నీళ్ళను తొలగించి శుభ్రత, పరిశుభ్రత పైన అవగాహన ప్రజలకు తెలియజేశాడు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద చెట్టు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ తన వంతుగా మొక్కలను పెంచి ప్రకృతినీ కాపాడాలని మాజీ కౌన్సిలర్ నాని అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్, ప్రభు, పాపయ్య, రమేష్, అరుణ్, సతీష్, గోపాల్, ఆర్ పిలు అంబిక, శశికళ, ఆశా వర్కర్ మానెమ్మ, వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

- నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 23 (సిరి న్యూస్):** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చ అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఏడుపాయల..

# చైర్మన్ పదవికి గ్రహణం వీడేనా?

## రెండుసార్లు నోటిఫికేషన్ వేసినా దరఖాస్తులు నిల్

- నామినేటెడ్ పదవులకు స్థానిక ఎన్నికల గండం
- పాపన్నపేటలో కొనసాగుతున్న చర్చ
- ఏడుపాయల చైర్మన్ అభ్యర్థిపై వీడని సందిగ్ధం
- ఎదురుచూపుల్లో ఆశావహులు

తెలంగాణలోనే ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల దేవస్థానంకు గ్రహణం వీడడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళకు దగ్గర పడుతున్నా నామినేటెడ్ పోస్టుల విషయంలో ఇంకా స్పష్టత రావడం లేదు. ముఖ్యంగా ఏడుపాయల చైర్మన్ పదవి ఊరిస్తూ ఆశావహుల్లో నిరాశను కలిగిస్తోంది. చైర్మన్ పదవి భర్తీ కోసం రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఎవరు కూడా దరఖాస్తు చేసుకోక పోవడంతో అయోమయానికి గురవుతున్నారు. సాదారణంగా స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించిన వ్యక్తికే ఏడుపాయల చైర్మన్ నియామకం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎవరికి అవకాశం కల్పిస్తారోనని సందిగ్ధం నెలకొంది. త్వరలోనే చైర్మన్ పదవిని భర్తీ చేస్తారని ఆశించినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించడంతో ఎన్నికల తర్వాతనే చైర్మన్ పదవికి మోక్షం లభించనుందని భావిస్తున్నారు.



(పాపన్నపేట-సిరిన్యూస్) పాపన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి నాయకులకు నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు దగ్గర పడుతున్నా నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఇంకా ఎలాంటి కదలిక లేకుండా పోయింది. ముఖ్యంగా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవుల భర్తీ ఆలస్యం కావడం పట్ల ఆశావహుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఏడుపాయల చైర్మన్ పదవి భర్తీ రేపో, మాపో అంటూ ప్రచారం సాగుతున్నా ఆచరణలో మాత్రం ముందుకు సాగడం లేదు.

### ఎందుకీ జాప్యం ? వర్గ విభేదాల భయమే కారణమా ?

పదవుల భర్తీలో జాప్యానికి గల కారణాలపై పార్టీ వర్గాల్లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే ఈ పదవులను భర్తీ చేయాలని పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారని తెలుస్తోంది. ఎన్నికలకు ముందు పదవులను భర్తీ చేస్తే వర్గ విభేదాలు తలెత్తి, పార్టీకి నష్టం జరుగుతుందనే భయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఏడుపాయల చైర్మన్‌గా మండలానికి చెందిన మల్లప్పను నియమిస్తున్నారని ప్రచారం సాగడంతో ఒక్కసారిగా గ్రూపు విబేధాలు బయటపడ్డాయి. మల్లప్పకు వ్యతిరేకంగా ఓ వర్గం మైనంపల్లి హన్మంతరావు వద్దకు వెళ్ళి మొరపెట్టుకోవడంతో అతని నియామకం పెండింగ్‌లో పడింది. తదనంతరం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ ఎవరు కూడా దరఖాస్తు చేసుకోక పోవడం గమనార్హం.

### నాయకులలో పెరుగుతున్న అసంతృప్తి...

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే పదవుల భర్తీ ఆలస్యం కావడం వల్ల వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తయినా పాపన్నపేట మండలంలో మాత్రం ఈ విషయంలో ఇంకా వెనకబడటం స్థానిక నాయకులను కలవరపెడుతోంది. ఈ జాప్యం స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందో లేదో వేచి చూడాలి.

సిరి 4 పటాన్ చెరు
The Largest Readers Local Digital Daily
పటాన్ చెరు, రామచంద్రపురం, అమీన్ పూర్, జిన్నారం, బొల్లారం, గుమ్మడిదల, గుమ్మడిదల రూరల్
ఆదివారం, ఆగస్టు -24-2025
www.Siridaily.com



అరబిందో ఫార్మా పరిశ్రమ ఫౌండేషన్ సహకారం అందజేత

# గ్రామ అభివృద్ధికి అరబిందో ఫార్మా సహకారం

**జిన్నారం (సిరి న్యూస్) :** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీ నగర్ గ్రామ అభివృద్ధికి పారిశ్రామిక వాడలోని అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతినిధులు శనివారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు 2 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని మాజీ సర్పంచ్ ప్రకాశం చారి అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో పరిశ్రమల సహకారం మరువలేనిది అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పరిశ్రమ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అరబిందో పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీధర్ సూరత్ హెచ్ ఆర్ మేనేజర్ శంకర్ ప్రసాద్ మాజీ వార్డు సభ్యుడు వీరేశం గౌడ్ నాయకులు వెంకటేష్ వేణుగోపాల్ కుమార్ బాలయ్య స్థానికులు ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ప్రశ్నార్ధకమేనా!

- **202 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష**
- **ఎండను, వానను లెక్కచేయని గ్రామస్తులు**
- **ఎత్తి వేసే వరకు ఉద్యమం ఆగదు : నల్లవల్లి గ్రామస్తులు**



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నల్లవల్లి గ్రామస్తులు

**గుమ్మడిదల, ఆగస్టు 23 ( సిరి న్యూస్):** డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గత 202 వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నల్లవల్లి గ్రామస్తులు రిలే నిరాహార దీక్షను చేపట్టిన విషయం విధితమే. నిత్యం గ్రామస్తులు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా తమ వంతు బాధ్యతగా రిలే దీక్షలో కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా 202 రోజులుగా రిలే నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ పూర్తిగా ఎత్తివేయాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు. నల్లవల్లి గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డ్ విషయంలో భయాందోళనకు గురవుతూనే ఉన్నారు. పూర్తిస్థాయిలో డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తేనే తమ బతుకులు బాగుపడతాయని లేదంటే ప్రశ్నార్ధకంగా మారిపోతాయని భయాందోళనలో ఉన్నామని గ్రామస్తులు తెలిపారు. 202 రోజులుగా గ్రామాలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఇప్పటివరకు ఇలాంటి స్పష్టమైన హామీ రాలేదని అన్నారు. ఎండనక వాననక నిత్యం డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని యధావిధిగా తమ వంతు బాధ్యతగా కొనసాగిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. 202 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న మా గ్రామం పై ఎవరు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు అన్నారు. మా గ్రామం పై ప్రజా ప్రతినిధులు గాని నాయకులు గాని కనికరం చూపడం లేదంటూ వారు విమర్శించారు.



సమావేశం లో మాట్లాడుతున్న డి ఎస్ పీ ప్రభాకర్

# ప్రశాతంగా పండుగలు నిర్వహించుకోవాలి

## పటాన్ చెరు పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశం

**పటాన్ చెరు, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** వచ్చే వినాయక చవితిని ప్రజలందరూ భక్త శ్రద్ధలతో జరుపుకోవాలని డి ఎస్ పి ప్రభాకర్ అన్నారు. పటాన్చేరు డివిజన్ పరిధిలో నీ 5 మండలాల అధికారులు, పోలీసుల తో ఆయన స్థానిక ఎం పీ డీ ఓ సమావేశ మందిరం లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అన్ని ప్రాంతాల్లో ప్రజల తో సమన్వయ కమిటీ లు ఏర్పాటు చేసుకొని పండగ ను ప్రశాంత వాతావరణం లో పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు నమోదు కాకుండా చూడాలని ఆయన ఆదేశాలు జారి చేశారు. ఈ సమావేశంలో పటాన్చెరు, అమీన్‌పూర్, బొల్లారం, బీడీఎల్ భానూర్, ట్రాఫిక్ పీఎస్, సీఐ జిన్నారం, జిన్నారం సర్కిల్, ఆర్‌సీ పురం, కొల్లూరు పోలీసు స్టేషన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. విద్యుత్, నీటిపారుదల, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, పటాన్చెరు, అమెన్‌పూర్, జిన్నారం, హత్నూర, గుమ్మడిదల ఎంఆర్‌ఓలు పటాన్‌చెరు, జిన్నారం, హత్నూర, గుమ్మడిదల డీఎల్‌పీఓ, ఎంపీడీఓ, లు గ్రేటర్ హైదరాబాద్ ఉప కమీషనర్లు అన్ని మున్సిపపాలిటిల కమీషనర్లు, ఏ టీ ఓ, ఫైర్ స్టేషన్ అధికారులు, పటాన్చెరు ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



హాజరైన వివిధ మండలాలకు చెందిన అధికారులు

# మార్వాడి గో బ్యాక్ కరెక్ట్ కాదు

**పటాన్ చెరు, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** మార్వాడి గో బ్యాక్ అనే నినాదం సరైంది కాదని బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం అన్నారు. ఈరోజు బలరాం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ ఎక్కడో పార్కింగ్ దగ్గర జరిగిన చిన్న గొడవను బూచిగా చూపించి స్వార్థ రాజకీయాల కోసం ఉద్యమాల పేరుతో మరో నాటకానికి తెర లేపారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మార్వడిలను గో బ్యాక్ అనడం సరైన పద్ధతి కాదని, ఇది చట్ట విరుద్ధం అని అన్నారు. గొడవ జరిగిన సమయంలో తప్ప ఎవరిదో నిర్ధారించి చట్టపరంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు, అంతే గాని మార్వాడి గో బ్యాక్ అనడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మార్వాడిలలో చిన్న చిన్న వ్యాపారాల నుంచి, పెద్ద పెద్ద వ్యాపారాల వరకు కష్టపడి చేస్తున్నారని దానిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మిగతా వర్గాల వారు కూడా కష్టపడి మరిన్ని పెద్దపెద్ద వ్యాపారాలు చేయాలని అన్నారు . తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వాములు అవ్వాలని కోరారు. భారతీయులందరూ ఎక్కడైనా నివసించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని చెప్పారు . మార్వాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా కొంతమంది ఆకతాయి పనులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే హిందువుల పైన, హిందు దేవాలయాల పైన దాడులు చేస్తున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు హిందువుల మధ్య చీలిక తీసుకురావడమే లక్ష్యంగా కొంతమంది అరాచక శక్తులు పనిచేస్తున్నాయిని ఆరోపించారు. ఇటువంటి ఉచ్చులో ప్రజలు పడవద్దని కోరారు. ఈ దేశానికి అక్రమంగా వలసలు వచ్చిన పాకిస్తానీలు, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన రోహింగ్యాలు, తెలంగాణ రాష్ట్రంలో కాకుండా భారతదేశం అంతట విస్తరించి వారు దేశ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతూ ఉన్నారని అన్నారు . వారి పైన చట్టపరమైన చర్యలను తీసుకోవాలని, అటువంటి వారిని భారతదేశం అవతలకు తరిమికొట్టడమే లక్ష్యంగా ముందుకు పోవాలి గాని హిందువులలో ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. హిందువులంతా ఐక్యతతో ముందుకు సాగాలని బలరాం చెప్పారు. మార్వాడి సోదర సోదరీమణులు తెలంగాణ రాష్ట్రాన్ని గౌరవిస్తూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.



సిరి |5| పటాన్ చెరు
The Largest Readers Local Digital Daily
పటాన్ చెరు, రామచంద్రపురం,అమిన్ పూర్, జిన్నారం, బొల్లారం, గుమ్మడిదల, గుమ్మడిదల రూరల్
ఆదివారం, ఆగస్టు -24-2025 www.Siridaily.com



రుద్ర హోమంలో పాల్గొన్న భక్తులు

## వీరభద్ర స్వామి ఆలయంలో
# రుద్ర హోమం

**గుమ్మడిదల, ఆగస్టు 23 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని శనివారం రుద్రహోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి అమావాస్యకు భక్తుల చేత ఆలయం ముందు ఏర్పాటుచేసిన హోమగుండంలో రుద్రహోమాని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రతి అమావాస్యకు రుద్ర హోమం, పౌర్ణమికి చండీ హోమం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల భక్తులందరూ హాజరు కావచ్చు అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త అశోక్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ సిబ్బంది రవీంద్రమూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



వనదుర్గ అమ్మవారి పూజలో పాల్గొన్న గ్రామ ప్రజలు

# వనదుర్గ ఆలయంలో అమావాస్య పూజలు

**జిన్నారం (సిరి న్యూస్):** జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ వనదుర్గ ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా గ్రామస్తులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న గ్రామ పెద్దలు భక్తులు అమ్మవారిని వివిధ పూలతో అలంకరించి అభిషేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# నోట్ బుక్‌లు బ్యాగులు అందజేత

**శివంపేట్ ఆగష్టు 23 ( సిరి న్యూస్) :** మండల కేంద్రమైన తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ఫ్యాట్స్, పెన్నులు, పలుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ (చిన్న యాదవ్), మహేష్,పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్ ,వినయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

- అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించాలి
- ప్రమాదకర పరిశ్రమల అత్యవసర సమీక్ష జరపాలి
- సామాజిక కార్యకర్తలు మెట్టు శ్రీధర్, కూన వేణు



అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ కు వినతి పత్రం ఇస్తున్న మెట్టు శ్రీధర్, కూన వేణు

**పటాన్ చెరు, ఆగస్టు 24 (సిరి న్యూస్) :** ప్రమాదకర పరిశ్రమలపై ఉన్నత స్థాయిలో సమీక్ష చేయాలని సామాజిక కార్యకర్తలు మెట్టు శ్రీధర్, కూన వేణు గోపాల్ లు జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘన కారణంగా సంభవించిన పారిశ్రామిక పేలుళ్లపై ప్రత్యేకంగా సిగాచి ఇండస్ట్రీస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి అందజేసిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి ఇండస్ట్రీస్‌లో ఇటీవల జరిగిన పారిశ్రామిక పేలుళ్లపై తీవ్ర ఆందోళనను తెలియజేయడానికి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ విషాద సంఘటనలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం భద్రతా చర్యలతో పాటు అత్యవసర ప్రణాళికలో తీవ్రమైన లోపాలను బహిర్గతం చేసిందన్నారు. ఇటువంటి సంఘటనలు ఫ్యాక్టరీస్ యాక్ట్, 1948, హజార్డస్ కెమికల్స్ రూల్స్, 1989, ప్రకారం జిల్లాలోని మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ (ఏం ఏ ఎచ్) పరిశ్రమల ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికలను సమీక్షించాల్సిన అవసరాన్ని అడిషనల్ కలెక్టర్ ధృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు. అగ్నిమాపక భద్రత, ప్రమాదకర పదార్థాల నిర్వహణ,వి అత్యవసర సంసిద్ధత ప్రోటోకాల్‌లపై ప్రత్యేక దృష్టితో, జిల్లాలోని అన్ని ఏం ఏ ఎచ్ పరిశ్రమలలో భద్రతా ఆడిట్‌ను నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సమన్వయం చేసుకుని, అటువంటి అన్ని యూనిట్ల కోసం ఆన్‌సైట్, ఆఫ్-సైట్ అత్యవసర ప్రణాళికలను సమీక్షించాలని ప్రాణాలను ప్రమాదంలో పడేసిన, చట్టబద్ధమైన భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన సిగాచి ఇండస్ట్రీస్‌పై కఠినమైన చట్టపరమైన, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా నిరోధించడానికి కార్మికుల సమీపంలోని నివాసితుల ప్రాణాలను రక్షించడానికి తక్షణ, నిర్ణయాత్మక చర్య చాలా అవసరం అనే విషయాన్ని వారు వివరించారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిగణిస్తారని, బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్, కూన వేణు లు కోరుతున్నారు.

# విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**జిన్నారం (సిరి న్యూస్) :** పాఠశాల విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి సూచించారు. శనివారం బొల్లారం మున్సిపల్ పరిధి బీసీ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పారిశ్రామికవాడలోని నికోమాక్ పరిశ్రమ యాజమాన్యం చేపట్టిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశ్రమ యజమాన్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు అల్పాహారాన్ని అందించాలని కోరిన వెంటనే పరిశ్రమ యజమాన్యం ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఎండి, జిఎంలను ఎంఈఓతో పాటు పాఠశాల హెచ్‌ఎం అంజయ్య ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, పరిశ్రమ ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అల్పారం పంపిణీ చేసిన ఎంఈఓ పరిశ్రమ యజమాన్యం

# వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- **202425 సీజన్ ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీలు త్వరగా పూర్తిచేయాలి**
- **అదనపు కలెక్టర్ మాధురి**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** జిల్లాలో ఖరీఫ్ వడ్ల కొనుగోలు సాఫీగా జరగడం కోసం సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ, పీడీడి ఆర్ డి ఓ , సహకార శాఖ, జిల్లా మార్కెటింగ్ శాఖ, రెవిన్యూ, వ్యవసాయశాఖ , రైసమిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు , కార్యదర్శి ,పలు విభాగాల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సహకార శాఖ, పీడీ డి ఆర్ డి ఓ లను కొనుగోలు కేంద్రాల జాబితా వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులు తమ వడ్లను సులభంగా అమ్ముకునేలా సదుపాయాలు కల్పించాలని, తూకం యంత్రాలు, గోడౌన్లు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలంలోని పంట సాగు పరిస్థితులు, పంటల వృద్ధి దశలు, అంచనా దిగుబడులపై స్పష్టమైన నివేదికను తయారు చేయాలని సూచించారు. రైతుల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వాస్తవిక అంచనాలు మాత్రమే ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు ప్రతి రైస్ మిల్లును క్రమం తప్పకుండా సందర్శించాలని స్పష్టం చేశారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)ను గడువులోగా పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం 2025 సెప్టెంబర్ 12వ తేదీ లోపు కస్టమ్ మిల్లింగ్ రైస్ మొత్తం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇంకా మిగిలిన సిఎంఆర్ డెలివరీ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందేనని, ఆలస్యం చేయరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, పౌరసరఫరాలశాఖ అధికారిణి బాలసరోజ, పిడి డిఆర్ డిఓ జ్యోతి, జిల్లా వ్యవసాయశాఖ నుండి శ్రీదేవి జిల్లా మార్కెటింగ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి సంబంధిత నేరాలు గ్యాంగ్ కేసులుగా గుర్తింపు

- **గ్యాంగ్ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించండి**
- **అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (సిరి న్యూస్):** ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు, గత 10 సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలను గుర్తించి, అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయండి. జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలు జారి చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి, వివిధ రకాల ఆసి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ, తెలంగాణ రాష్ట్ర గౌరవ డి.జి.పి జితేందర్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం, గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించడం జరిగింది. ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా కూడా విధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేసారు.



# శనేశ్వర స్వామి కల్యాణోత్సవం

- **పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ**
- **కేతకీ ఆలయం సప్తపురి శనీఘాట్‌లకు పోటెత్తిన భక్తులు**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** శని అమావాస్యను పురస్కరించుకుని ఝరాసంగం మండల కేంద్రంలోని కేతకీ ఆలయంతో పాటు బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం,ఏడాకులపల్లిలోని సప్తపురి శనీఘాట్ ఆలయాలకు శనివారం భక్తులు పోటెత్తారు. దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన జైష్టాదేవీ సహిత శనేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైధ్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సంహ పాల్గొన్నారు. ఆశ్రమంలోని శనైశ్వర స్వామికి తిలతైలాభిషేకం నిర్వహించారు. జ్యోతిర్లింగానికి అభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాఘ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, భావి పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు శాలువా,పూల మాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆశ్రమాన్ని సందర్శించిన నాయకలు,అధికారులు దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని శని అమావాస్యను పురస్కరించుకుని శనివారం శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవెందర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై.నరోత్తం, కేతకీ ఆలయ పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్, మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షలు హన్మంత్‌రావు పాటీల్, జహీరాబాద్ డీఎస్పీ సైదానాయక్‌లు దర్శించుకుని శనైశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహించి స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కేతకీ ఆలయంలో సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పూజలు కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం అమావాస్య సందర్భంగా జహీరాబాద్ సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి కవితా దేవి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన శివలింగానికి అభిషేకం నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ శివరుద్రప్ప పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

• వెల్దుర్తి ఎస్సై బాలరాజు



**వెల్దుర్తి ఆగస్టు 23 (సిరి న్యూస్):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా * పోలీస్ స్టేషన్లో* అన్ని మతస్తుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్గనైజర్లు ప్రజాప్రతినిధులు,తో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మండపాలకు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి తీసుకోవాలని, రహదారులకు అడ్డంకులుగా లేకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే వాడాలి అని తెలిపారు. రాబోయే పండుగలను ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలు శాంతియుత వాతావరణం జరుపుకోవాలని ఉత్సవాల ర్యాలీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా జరగాలని అందుకు కావలసిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. డిజె సౌండ్ సిస్టమ్స్ అధిక శబ్దం చేసే పరికరాలకు అనుమతి లేదని వివరించారు. లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ర్యాలీలు ఊరేగింపులు నిర్ణయిత సమయాల్లో మాత్రమే నిర్వహించాలని తెలిపారు రెండు మతాల ఉత్సవాలు ఒకేసారి జరుగుతున్న సందర్భంలో పరస్పర సహనంతో వ్యవహరించాలని సూచించారు.పండగల సమయంలో యువకులు సంయమానం పాటించాలని, పెద్దలు యువకులకు దిశ నిర్దేశం చేస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియాలో అపార్థాలు కలిగించే పోస్టులు పెట్టరాదని తెలిపారు. ప్రజలందరూ చట్టాలు, నియమాలను పాటించి ఉత్సవాలను ఆహ్లాదంగా శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు,ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం



**నర్సాపూర్, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** నేటి ఆధునిక ప్రపంచంలో మానవుడు రోజు ఏదో ఒక పని చేసుకుంటూ జీవిస్తున్నారు ఆ జీవన విధానంలో మార్పులు కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నారు. నర్సాపూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆవరణలో నిత్య జీవన యోగా సాధన సమితి ఆధ్వర్యంలో రోజు యోగ తరగతులు నిర్వహిస్తున్నారు. శనివారం నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు లయన్ కే వి నరసింహారెడ్డి ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి యోగ ,నడక, వ్యాయామం ఏదో ఒకటి నచ్చింది చేస్తే రోగాలను నివారించవచ్చు దీంతో పాటు ఆహారపు అలవాట్లను మార్చుకుంటే ఎలాంటి వ్యాధులు అయినా దరిచేరవని అన్నారు రోజు ఏ ఆహారము ఏ మోతాదులో తీసుకోవాలో వివరించారు దీంతో ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులైన అదుపులో ఉంచుకోవచ్చని యోగ మానసిక ప్రశాంతతను, నడక శరీరంలో ఉన్న క్యాలరీలను తగ్గిస్తుంది రెండింటిని కాస్త చూసుకుంటూ శరీరానికి తగ్గట్లుగా ఉన్నదానిని ఎంచుకోవాలని సూచించారు వీటిని కూడా గురూజీల పర్యవేక్షణలో మాత్రమే చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగ గురూజీ బుస చంద్రశేఖర్ గుప్తా సంతోష్ కుమార్ రవీందర్ లయన్ ,మంద జైపాల్ ,శ్రీనివాస్ రాములు యాదవ్, హనుమంత్ తదితరులు ఉన్నారు.

## రైల్ నుండి పడి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మృతి



**మనోహరాబాద్, ఆగస్టు 23 (సిరి న్యూస్) :** రైల్ నుండి కాలు జారీ పడి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ రైల్వే స్టేషన్ లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మనోహరాబాద్ కు చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తాడేపు కిష్టయ్య 60 గత కొన్ని సంవత్సరాల నుండి కుటుంబ సభ్యులతో మల్కాజిగిరిలో నివాసముంటున్నాడు. మనోహరాబాద్ లో వ్యవసాయ పొలం ఉన్నందున పనుల నిమిత్తం శనివారం ఉదయం గ్రామానికి చేరుకొని పొలం పనులు ముగించుకున్నాడు. తిరిగి మల్కాజిగిరి కి వెళ్లడానికి రైలు ఎక్కాడు. రైల్ నుండి కాలు జారి పడటంతో రెండు కాళ్లు విరిగిపోయాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన మేడ్చల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

# పాతపెన్షన్ పునరుద్ధరించాలి

• తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన టీపీయూఎస్ నాయకులు




**చేగుంట ఆగష్టు 23 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు కోరుతూ,నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించిన తపస్ సంఘ నాయకులు, అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీకాంత్ కి సిపిఎస్ రద్దు కోరుతూ వినతిపత్రం అందజేశారు, పత్రికా విలేకరుల సమావేశంలో తపస్ మండల శాఖ అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్,మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా,సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని. సీపీఎస్ రద్దుచేసి, పాతపెన్షన్,కల్పిస్తారనే ఉద్దేశంతో,వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని అన్నారు, తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి,నేటి ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్నిను పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షి రిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన

# భగలాముఖి శక్తిపీఠం

• భక్తులకు అన్నదానం



**శివంపేట్ ఆగష్టు 23 (సిరి న్యూస్):** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట లోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల చెందిన భక్తులు వచ్చి అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. బగలాముఖీ శక్తిపీఠం సలదాతలు పబ్బ రమేష్ గుప్త-స్వరూప రాణి పుణ్యదంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త -స్వాతి పుణ్య దంపతులు, శ్రావణమాసం చివరి రోజు కావడంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఐడియా పిచ్చింగ్ పోటీలు

- పాల్గొన్న ఏపీ, టీజీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు మహారాష్ట్ర విద్యార్థులు

**నర్సాపూర్ ఆగస్టు 25( సిరి న్యూస్):** డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం హైబ్రిడ్ మోడ్ లో పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ వారి నిర్వహణ ద్వారా "జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం, ఐడియా పిచ్చింగ్"ను శనివారం బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహించారు ఈ పోటీకి వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు మహారాష్ట్రలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు , కళాశాలల నుండి 56 విద్యార్థి బృందాలు నమోదు చేసుకున్నాయని ప్రిన్సిపాల్ సంజయ్ దూబే తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా "లూసెస్ ఇన్నోవేషన్ సి ఇ ఓ, ఐఇఇఇ. ఆర్ 10 పేస్ కార్యదర్శి డాక్టర్ మూర్తి బలిజేపల్లి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ "పవరింగ్ టుమారో: ఇన్నోవేషన్, ఇంటెలిజెన్స్ & ఇంపాక్ట్ ఇన్ ది ఫ్యూచర్ ఎనర్జీ ల్యాండ్‌స్కేప్" అనే అంశంపై ఉపన్యాసం చేశారు, ఇంధన రంగాన్ని రూపొందించడంలో IEEE పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ రిటైర్డ్ జనరల్ మేనేజర్, లైఫ్ సీనియర్ IEEE సభ్యుడు, IEI ఫెలో అయిన ఆర్. కన్నన్ మాట్లాడుతూ "పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు దృశ్యం, సవాళ్లు ఇంజనీర్లకు అవకాశాలు" అనే అంశంపై విపులంగా విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ కాలేజీ . డైరెక్టర్ డాక్టర్ K.లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఆవిష్కరణ, సహకారం భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఇంధన పరిష్కారాల కోసం ఈ సింపోజియం ఒక విలువైన ఇన్నోవేషన్ పరిశోధనలకు వేదికగా ఉపయోగపడుతుందని విద్యార్థులు ఇటువంటి వేదికల ద్వారా నూతన అంశాలు తెలుసుకోవాలని చెప్పారు. కె. రాయుడు మాట్లాడుతూ జ్ఞానాన్ని పంచుకోవడం, ఆవిష్కరణలను పెంపొందించడం మరియు భవిష్యత్ స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం అందించడంలో ఆలోచనలను పిచింగ్ చేయడంలో పోటీల ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ సింపోజియంలో విద్యార్థులు తయారు చేసిన విద్యుత్, యుటిలిటీ రంగానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటి మరియు గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల పరికరాలు వాటి పరిష్కరాలు ప్రదర్శించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం జరిగింది. ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం పోటీల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్,ఫాకల్టీ మెంబర్స్, వివిధ రాష్ట్రాల, ప్రఖ్యాత యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చైతన్య భారతి స్కూల్‌కు జాతీయ అవార్డు

- సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ పాఠశాల అవార్డు అందుకున్న కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్




**మెదక్ ఆగష్టు 23 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని చైతన్య భారతి పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డు దక్కిందని,పాఠశాల కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్ లోనీ నియో కన్వెన్షన్ లో ఏడోటెక్ ఎక్స్పో ఆధ్వర్యంలో బెస్ట్ కరస్పాండెంట్ అవార్డులు ప్రధానం చేసారని,వాటిలో మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎంపికవగా,అందులో మెదక్ పట్టణానికి చెందిన చైతన్య భారతి హై స్కూల్ కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్ కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు దక్కిందన్నారు.మెదక్ పట్టణంలో అత్యుత్తమైన విద్యతోపాటు,వ్యక్తిత్వ వికాసం. సాంస్కృతిక. క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు అవార్డుకు ఎన్నికయిందని,ఈ అవార్డును ట్రెస్మా అధ్యక్షులు ఎస్ మధుసూదన్ రావు, కార్యదర్శి శేఖర్, కోశాధికారి రాఘువేందర్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రధానం చేసారన్నారు.పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో చైతన్య భారతి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి, ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి మరియు జిల్లాలోని కరెస్పాండెంట్లు మిత్రులు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.







## కరస్పాండెంట్‌కు అవార్డు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 23 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం ట్రెస్మా ఆధ్వర్యంలో శనివారం నియో కన్వెన్షన్ హాల్ జన్వాడా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఉత్తమ కరస్పాండే మరియు ఉత్తమ ఉపాధ్యాయు సేవలకు ఏటా అందించే సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డులను ప్రదానోత్సవం లో పెద్ద శంకరంపేట సంస్కార్ విద్యాలయ కరెస్పాండెంట్ సీతారామ రావు దేశ్పాండే కు అవార్డును ప్రధానం చేశారు. అవార్డు పొందినందుకు ట్రెస్మా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి, కార్యదర్శి జితేందర్ రెడ్డి, రవీందర్లకు సీతారామ రావు ధన్యవాదాలు తెలిపారు.

# అంజనాద్రి మహా పాదయాత్రకు ఘన స్వాగతం

- పేట రామాలయంలో భజనలు ప్రత్యేక పూజలు
- కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయానికి చేరుకున్న పాదయాత్ర



**పెద్ద శంకరంపేట ఆగస్ట్ 23 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్ర నుండి శనివారం కిషోర్ పంతులు ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు పెద్ద శంకరంపేటలో రామాలయం వద్ద ఘన స్వాగతం పలికారు.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్రం నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర లో శ్రీరాముడు. హనుమాన్ విగ్రహాలతో పెద్ద శంకరంపేట పట్టణపుర వీధుల గుండా ఊరేగింపుగా రామాలయానికి చేరుకున్నారు. పేట రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక భజనలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద శంకరంపేట నుండి సైతం గ్రామ పెద్దలు యువకులు హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.. ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం వద్ద భక్తులందరికీ రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యల్పహారం తేనెటీ విందు భక్తులందరికీ అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి.. మోచి గంగారం.. రామలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనక రాజు.. గ్రామ పెద్దలు హిందూ సంఘాల బాధ్యులు జంగం శ్రీనివాస్ మురళి పంతులు.. సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్..శ్రావణ్ కుమార్..కన్నయ్య గారి రమేష్.. డాక్టర్ అనిల్. రాగం సిద్దేశ్వర. శ్రీనివాస్. .. రవి వర్మ. చకిలం సంతోష్. సురేష్ గౌడ్. కుమార్ సతీష్ గౌడ్. రవి వర్మ. మురళి చారి. దస్వంత్. శైలేష్ రమేష్.. నవీన్. అధిక సంఖ్యలో యువకులు.. మహిళలు. అధిక సంఖ్యల హిందూ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

- హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం
- ఆలయాల్లో సందడి భారీగా దర్శించుకున్న భక్తులు



**కౌడిపల్లి ఆగస్టు 23 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందన లంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ( ఎన్ఆర్ఐ లండన్ ) భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద చంద్రకళ దీక్ష కుటుంబ సభ్యులు (ఎన్నారై అమెరికా) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గరిబోయిన నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పరిశ్రమ నుండి శబ్దాలు

## వాయు కాలుష్యంతో ఇబ్బందులు



**మనోహరాబాద్, ఆగస్టు 23 (సిరి న్యూస్):** పరిశ్రమ నుండి వెలువడే భయంకరమైన శబ్దాలు, వాయు కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాళ్లకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఇంట్రా బ్రిక్స్ లైట్ వెయిట్ సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమ ముప్పిరెడ్డిపల్లి గ్రామా శివారులో ఉన్న ఈ పరిశ్రమ నుండి అర్ధరాత్రి వేళల్లో భారీ ఎత్తున భయంకరమైన శబ్దాలతో పాటు దుర్వాసనతో కూడిన వాయు కాలుష్యం వస్తుందని గ్రామస్తులు వాపోయారు. ప్రతిరోజు అర్ధరాత్రి వచ్చే ఈ శబ్దాలతో వృద్ధులు , చిన్నపిల్లలు నిద్రలోంచి ఉలిక్కిపడి భయభ్రాంతులకు గురవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే దుర్వాసనతో కూడిన వాయు కాలుష్యానికి ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయమై గ్రామస్తులు పరిశ్రమకు వెళ్లి పరిస్థితిని పరిశ్రమ యజమానులకు వివరించారు. తక్షణమే శబ్దాలు, వాయు కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. టీజీఐఐసి అధికారులు స్పందించి పరిశ్రమను సందర్శించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. అలాగే పరిశ్రమ బయట పరిశ్రమకు వచ్చే భారీ వాహనాలు రోడ్డుపై నిలపడంతో వచ్చి పోయే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన



**వెల్దుర్తి ఆగస్టు 23,( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి, చేరిలా, గ్రామంలో శనివారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణానికి వెల్దుర్తి మండల ఎంపీడీవో ఉమా దేవి, శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం,ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ పిఆర్ పవన్, పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.




**జిల్లా కలెక్టర్ కె. హైమావతి కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ ఓ అబ్దుల్ రహమాన్ తదితరులు ఉన్నారు.**

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**కౌడిపల్లి ఆగస్టు 23(సిరి న్యూస్) :** చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చేపల వల చెరువులో కాళ్లకు చుట్టుకుని నీట మునిగి వ్యక్తి చనిపోయిన సంఘటన మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన వద్ది రమేష్ వయసు 44 గ్రామంలో కూలీ పని చేస్తూ జీవనం చేస్తున్నాడు కాగా శుక్రవారం సాయంత్రం ఇంట్లో చేపలు తెస్తానని బయలుదేరాడు సాయంత్రం అయినా రాకపోవడంతో భార్య లావణ్య వెతకగా గ్రామ సమీపంలోని అవుసలివాణికుంట వద్ద బట్టలు కనబడటంతో చెరువులో గాలింపు చేపట్టాగా మృతదేహం లభ్యం అయింది. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.